**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 31.01.2026** **సమయం: 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. 2026-27 కేంద్ర బడ్జెట్ ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రేపు లోక్ సభకు సమర్పిస్తారు.
2. అరబ్ ప్రపంచంతో భారత్ కు కల ప్రాచీన సంబంధాలు ఈనాడు కూడా అరబ్ దేశాలతో మైత్రికి పునాదిగా ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
3. Rajya Sabha MP Sunetra Pawar ఈరోజు Maharashtra ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.
4. Elena Rybakina ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ గెలుచుకున్నారు.

..................................................

**EVE NIRMALA-BUDGET:**

2026–27 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రేపు లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనంతరం, బడ్జెట్ ప్రతిని రాజ్యసభకు కూడా సమర్పిస్తారు. ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడో పదవీ కాలంలో ప్రవేశపెట్టనున్న మూడో బడ్జెట్. బడ్జెట్ తయారీకి ముందు ఆర్థిక మంత్రి ఆర్థికవేత్తలు, ట్రేడ్ యూనియన్లు, విద్యా–ఆరోగ్య రంగ ప్రతినిధులు, ఎంఎస్ఎంఈలు, వాణిజ్యం–సేవలు, పరిశ్రమ, ఆర్థిక రంగం, మూలధన మార్కెట్ల ప్రతినిధులు తదితర పలు వర్గాల భాగస్వాములతో ప్రీ-

బడ్జెట్ సంప్రదింపుల సమావేశాలు నిర్వహించారు. వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ కూడా వ్యవసాయం గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై విస్తృత ప్రీ-బడ్జెట్ చర్చలు నిర్వహించి, అందులో వచ్చిన సూచనల సమగ్ర నివేదికను ఆర్థిక మంత్రికి సమర్పించారు. 2019లో బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న తొలి ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించనున్నారు. తన బడ్జెట్ ప్రసంగంలో ఆమె వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ ఆదాయ–వ్యయ ప్రణాళికలను వివరించనున్నారు. వృద్ధి, ఉపాధి సృష్టి, ఆర్థిక స్థిరత్వం ప్రధాన లక్ష్యాలుగా రాబోయే ఏడాది కోసం ప్రభుత్వ ఆర్థిక దిశానిర్దేశాన్ని ఈ బడ్జెట్ ప్రతిబింబించనుంది. బడ్జెట్ సిద్ధం చేసే ప్రక్రియలో యువత సహా పౌరుల నుంచి వివిధ వేదికల ద్వారా సూచనలు సేకరించగా, అవి రాబోయే కేంద్ర బడ్జెట్ 2026–27లో ప్రతిఫలించనున్నాయి. పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రసంగం పూర్తైన తర్వాత కేంద్ర బడ్జెట్ మొబైల్ యాప్  వెబ్‌సైట్‌లో బడ్జెట్ పత్రాలు అందుబాటులో ఉంటాయి. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆర్థిక మంత్రి దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు ముప్పై మంది కాలేజీ విద్యార్థులతో పరస్పర చర్చ నిర్వహించనున్నారు. జనవరి 28న ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 2 వరకు కొనసాగనున్నాయి.

ఉగ్రవాదానికి జీరో టాలరెన్స్ అనేది ఎటువంటి రాజీ లేకుండా ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉండాల్సిన సార్వత్రిక ప్రమాణంగా మారాలని విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్ ఈ రోజు అన్నారు. న్యూఢిల్లీలో జరుగుతున్న రెండో భారత్–అరబ్ విదేశాంగ మంత్రుల సమావేశం ప్రారంభ సందర్భంగా మాట్లాడుతూ ఆయన, ఉగ్రవాదం వివిధ రూపాలలో భారత్‌కు, అరబ్ దేశాలకు సామాన్యమైన ముప్పుగా ఉందని పేర్కొన్నారు.

**[ఎస్/బీ – జైశంకర్]**

భారత్‌కు లీగ్ ఆఫ్ అరబ్ స్టేట్స్ (LAS)కు చెందిన అన్ని దేశాలతో బలమైన భాగస్వామ్యాలు ఉన్నాయని, వీటిలో చాలా చారిత్రక మూలాలు ఉన్నవని డా. జైశంకర్ తెలిపారు. వివిధ

కారణాల వల్ల ప్రపంచ క్రమం రూపాంతరం చెందుతున్న కీలక దశలో మనం సమావేశమవుతున్నామని, ఈ మార్పుల్లో రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, జనాభా అంశాలు అన్నీ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన అన్నారు.

**ప్రధాన మంత్రి – అరబ్ విదేశాంగ మంత్రులు:**

రెండో భారత్–అరబ్ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు న్యూఢిల్లీలో ఉన్న అరబ్ దేశాల విదేశాంగ మంత్రుల ప్రతినిధి బృందం, లీగ్ ఆఫ్ అరబ్ స్టేట్స్ ప్రధాన కార్యదర్శి అరబ్ ప్రతినిధి బృందాల నేతలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు కలిశారు. ఈ సందర్భంగా భారత్ అరబ్ ప్రపంచం మధ్య ఉన్న లోతైన, చారిత్రక ప్రజా సంబంధాలు అనేక సంవత్సరాలుగా ద్వైపాక్షిక సంబంధాలను ప్రేరేపిస్తూ బలోపేతం చేస్తున్నాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాల్లో భారత్–అరబ్ భాగస్వామ్యానికి సంబంధించిన తన దృక్పథాన్ని మోదీ వివరించారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, సాంకేతికత, ఆరోగ్య సంరక్షణతో పాటు ఇతర ప్రాధాన్య రంగాల్లో సహకారాన్ని మరింత లోతుగా పెంచేందుకు భారత్ కట్టుబడి ఉందని, ఇది అన్ని దేశాల ప్రజలకు పరస్పర లాభాలను చేకూరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. పాలస్తీనా ప్రజలకు భారత్ నిరంతర మద్దతును పునరుద్ఘాటించిన ప్రధాని, గాజా శాంతి ప్రణాళిక సహా కొనసాగుతున్న శాంతి ప్రయత్నాలను స్వాగతించారు. ప్రాంతీయ శాంతి స్థిరత్వాన్ని సాధించే దిశగా చేస్తున్న ప్రయత్నాలకు మద్దతుగా అరబ్ లీగ్ కీలక పాత్ర పోషిస్తున్నందుకు ఆయన అభినందనలు తెలిపారు.

..........NSD

**EVE. AMIT SHAH BENGAL:**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై, తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. సమాజాన్ని విభజిస్తూ రాష్ట్రాన్ని బలహీనపరుస్తున్నారంటూ ఆయన ఆరోపించారు. బాగ్డోగ్రాలో జరిగిన బీజేపీ ర్యాలీలో మాట్లాడిన అమిత్ షా, మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం వర్గాలను ఒకదానికొకటి

ఎదురుగా నిలబెట్టి బెంగాల్ సామాజిక ఐక్యతకు భంగం కలిగించిందని ఆరోపించారు. అంతకుముందు ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బరాక్‌పూర్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన అమిత్ షా, రాష్ట్రంలో ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారం లేకపోవడం వల్ల సరిహద్దు ప్రాంతాల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేయలేకపోయామని ఆయన విమర్శించారు. నజీరాబాద్‌లోని గోదాంలో జరిగిన అగ్నిప్రమాదంలో 27 మంది సజీవదహనం అయిన ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.

..........NSD

**REV. MAHA-SUNETRA PAWAR-NCP:** రాజ్యసభ సభ్యురాలు సునేత్ర పవార్ ఈ రోజు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 62 ఏళ్ల సునేత్ర పవార్ రాష్ట్ర తొలి మహిళా ఉప ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు. ఈ పరిణామం ఆమె భర్త, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో అకస్మాత్తుగా మరణించిన నేపథ్యంలో చోటు చేసుకుంది. అంతకుముందు, దక్షిణ ముంబైలోని విధాన భవన్ సముదాయంలో ఉన్న దివంగత అజిత్ పవార్ కార్యాలయంలో జరిగిన పార్టీ శాసనసభ పక్ష సమావేశంలో సునేత్ర పవార్‌ను ఎన్‌సీపీ శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

..........NSD

**COAST GUARD - RAISING DAY:**

భారత తీర రక్షక దళం (ఇండియన్ కోస్ట్ గార్డ్) రేపు తన 50వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకోనుంది. దేశానికి దాదాపు ఐదు దశాబ్దాలుగా అంకితభావంతో, నిస్వార్థంగా అందించిన సేవలకు ఇది ఒక మైలురాయి. 1977లో కేవలం ఏడు ఉపరితల వేదికలతో ప్రారంభమైన భారత తీర రక్షక దళం, ఈనాడు 155 నౌకలు 80 విమానాలతో కూడిన శక్తివంతమైన సముద్ర దళంగా అభివృద్ధి చెందింది. 2030 నాటికి 200 ఉపరితల వేదికలు 100 విమానాల లక్ష్యాన్ని సాధించేందుకు కోస్ట్ గార్డ్ సిద్ధంగా ఉంది. 1977 ఫిబ్రవరి 1న

ఏర్పాటు చేసిన భారత తీర రక్షక దళం, ఎప్పటికప్పుడు ఉత్పన్నమౌతున్న సముద్ర సవాళ్లను ఎదుర్కోనడం భారత్ విస్తరిస్తున్న సముద్ర ప్రయోజనాలను కాపాడడం అనే లక్ష్యంతో పని చేస్తోంది. సముద్ర చట్టాల అమలు, తీర భద్రత, శోధన రక్షణ, సముద్ర పర్యావరణ పరిరక్షణ, మానవతా సహాయం వంటి బాధ్యతలను నిర్వహించే శక్తివంతమైన, బహుముఖ సముద్ర దళంగా ఇది ఎదిగింది.

..........NSD

**REV. EVE. AUSTRALIAN OPEN TENNIS**:

ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ లో ఈ రోజు మెల్‌బోర్న్ పార్క్‌లో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో ఎలెనా రిబాకినా ఈ రోజు అరిన సబలెంకాను 6–4, 4–6, 6–4తో ఓడించి తన కెరీర్‌లో తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను చేసుకున్నారు. పురుషుల సింగిల్స్ ఫైనల్లో నాలుగో సీడ్ సెర్బియా ఆటగాడు నోవాక్ జోకోవిచ్ రేపు ప్రపంచ నంబర్ వన్ స్పెయిన్ ఆటగాడు కార్లోస్ ఆల్కరాజ్‌ను ఎదుర్కోనున్నారు.

..........NSD

**PARAS** **EP-I**

**31.01.2026**

**EVE NIRMALA-BUDGET**

Finance Minister Nirmala Sitharaman will present the Union Budget 2026-27 in the Lok Sabha tomorrow. After presentation of the Budget in the Lower House, the copy of the budget will be tabled in the Rajya Sabha. It will be the third Budget of the Narendra Modi government in its third term.

Before the budget Preparation, the Finance Minister held pre Budget consultations meetings with several stakeholders, including experts and

representatives from economists, trade unions, education and health sector, MSME, trade and services, industry, economists, financial sector and capital markets. Agriculture Minister Shivraj Singh had also held extensive pre-Budget consultations on various aspects related to agriculture and rural development and submitted compiled report of suggestions to the Finance Minister. More from our correspondent.

**(V/C - ANAND/SUPARNA)**

***Finance Minister Sitharaman is set to present a record ninth consecutive Union Budget, since assuming office in 2019. In her budget speech, she will outline the government's revenue and expenditure plans for the next financial year. The Budget is expected to outline the government's economic roadmap for the coming year, with a focus on growth, employment generation and fiscal stability. During the course of Budget preparation, various inputs have been sought from the citizens, including youth, through various platforms, which will reflect in the upcoming Union Budget 2026-27. The Budget documents will be available on the Union Budget Mobile App and the website after the completion of the Budget Speech in Parliament. After the presentation of the Union Budget, Finance Minister will interact with around thirty college students from different regions of the country. The Budget session which began on 28th January will continue till 2nd April. With Dipendra Kumar, Suparna Saikia, Akashvani News Delhi.***